## అభాగిని.

[కిలకలధ్వనితో యమునానది ప్రవహిస్తూంది. నదీగర్భంలో పెద్ద పెద్దఅలలు విజృంభించి యొడ్డునున్న యిసుకశయ్యలతో నాట్యమాడుతున్నై. సౌదామినీకాంత తన యప్రతిభా సౌందర్యాన్ని లోకానికి చూపిస్తూ తనలో తాను గర్విస్తూంది. చంద్రకాంత శిలామయమైన అక్బరు పాదుషా దివ్యభవనాలు దివ్యకళలతో విరాజిల్లుతున్నై. ఇదేసమయాన్ని ఒక స్త్రీ నదీతీరాన్ని కూర్చుని సలీంభవనాన్ని రెప్పవేయకుండా తదేకదృష్టితో వీక్షిస్తూంది.]

"విధికృతంగాకపోతే నాతల్లి మసీదుమెట్లపైనెందుకు మరణిస్తుంది. సలీం అదేసమయాన్ని నమాజుకై వచ్చి నాతల్లి శవమతి గౌరవముతో పూడ్చవలసినదిగా తనసేవకుల కెందుకాజ్ఞాపించాలి. పోనీ, ప్రజాసుఖం వాంఛించి యాతఁడా తెఱఁగున ప్రవర్తించినా, పోవునపుడాతఁడు నన్నేల పదే పదే చూస్తూపోవాలి. ఆచూపులు ప్రేమ చూపులని నాకపుడే స్పృహించి యుండినచో——.

(సలీం నుద్దేశించి) ప్రభూ! భావి మొగల్ సామ్రాజ్య సింహాసనాసీనుఁడవు. నేనొక నీచ కన్యనుగదా! నీకైనను స్ఫురించలేదా యొక నీచవనిత ప్రేమ శృంఖలముల దగుల్కొనుట మొగలాయీ యశక్షీణమున కేనని. సలీమ్! నీవు ప్రకృతికి జోహార్ చేశావ్. నీతప్పేం లేదు. విధివ్రాత.——

సలీం పాఱవేసుకొన్న రత్నాభరణం నాకెందుకు దొరకాలి. దొఱకినవస్తువు ఒంటరిగనున్న సమయాన్ని నేనెందుకు సాహసించి అర్పించాలి. సమర్పించుట నావిధి. నావిధిని నేను నెఱవేర్చుకొనుచుండగ సలీం-ఆసలీం-కృతజ్ఞతా వందనము లర్పించుటకు బయలుగ నా హస్తాన్ని——

నదీరా—నేను పుట్టిన పదో రోజున నా జననీ జనకులు నాకల్లారుముద్దుగా నిడిన నదీరా నామము, అనర్కలీగ అక్బరుపాదుషా నన్నెందుకు మార్చాలి. ఆ యనర్కలీ నామముతోనే నా కంత్యదశ ప్రారంభమైనదని సూచించుటయే పాదుషా యాశయమా!

విధి ప్రేరణంగాకపోతే మెహర్ నాపై నేల కత్తిగట్టాలి? ఆమె యెడ నేను చేసిన అత్యాపచారము, అపరాధము యేమైనవుందా! అబ్బా! ఒళ్లు జలదరిస్తూంది. తలుచుకుంటే దుఃఖంఆగదు. ఆ అంబరరాజకుమారి కొజ్జాలచే కొట్టించిన కొరడాదెబ్బలు యీ నునుపైన శరీరంమీద యెట్లాతట్లు తేరినై. ఆసమయాని స్రవించినరక్తం అదే సూచనా రాజ్యక్షయానికి.

అక్బర్! నాఁడు నీజన్మదినోత్సవసమయాన్ని నన్నెందుకు నాట్యకత్తెగా నియమించావ్. నియమించావనుకో సర్వమెఱిఁగిన నీవు - నాట్యం చేస్తూ తప్పటడుగు వేశానని - నీసుతుని ప్రేమ వీక్షణాలతో పరికించానని తప్పుబట్టి నన్నంతఃపురంనుంచి త్రోసివేస్తావా. అలసినపుడట్టి యవస్థకులోను కాకూడదా?

నేను దాసిని. నీచాంగనను. ప్రేమిస్తే నీవంశ మర్యాదలకు గౌరవం నశిస్తుంది. ప్రజలు మొగలాయీ సామ్రాజ్య సింహాసనాసీనులను గౌరవించరు. అక్బర్! ఔను. నీయభిప్రాయము సరియైనదే. నీచజాతి కావుననే స్వజాతీయకన్యల వదలి అన్యకాంతల పరిగ్రహించుట. ఈనాటికి నీకు పాదుషా గౌరవము కల్గినదని యొప్పవెల్లరు

నునీచులేనా. కష్టాలలోనున్న నీతండ్రిని రాజ్యం విడిచి పలాయన మంత్రమవలంబించిన నీతండ్రిని- ఉమర్కోట ప్రభువైన ఉదయసింహుఁడు ఆదరింపకయే యుండినచో ఇపుడీ విశాల విశ్వానికి నీవు పాదుషానని చెప్పుకొనగలిగి యుండెడి వాడవా. పారసీకరక్తం నా ప్రతిరక్తనాళంలోను ప్రవహిస్తూంది. కాలమానంచేత నేనిట్టినీచస్థితికి వచ్చానుకాని అక్బర్! నీతాతయైన బేబర్ యీ దేశాన్ని ఆక్రమించి మొగలాయీసామ్రాజ్యం ప్రతిష్ఠించకపూర్వం ఏదశయందుండెడివాఁడో కొంచెం ఆలోచించుకో!!

సలీం! నాఁడు రంగ్ మహల్ సౌధంలో సితారువాయించుకుంటూ ప్రణయగీతాలు పాడుకుంటూన్న సమయంలో అంబర రాజకుమారి నన్ను కొరడాలచే కొట్టిస్తూందని విని మొతపరితపించావ్. స్పృహలేని నన్ను నీప్రసాదానికి స్వయముగా గొనివచ్చి పరిచర్యచేస్తూ నాతో పల్కిన వాక్యాలేమైనా జ్ఞప్తికున్నాయా. మానవ నిర్మితాలైన కులభేదాలు ప్రేమరాజ్య విస్తృతికి నిరోధకాలు. ప్రేమ రసవాహినిలో కులపర్వతాలు మధుఖండాల్లాగ కరగిపోతాయి. అనలేదూనీవు. నేను నీప్రేమ నాశించే యిన్ని కష్టాలకు లోనగుచున్నాను. తుచ్ఛమైన నీమొగలాయి సామ్రాజ్య సింహాసనాన్ని చూచి కాదు. నీకు దయలేదూ నామీఁద. నీకు విశ్వాసంలేకపోతే యిదుగో యీఖడ్గంచేత నావక్షస్థలం చీల్చిచూడు నీప్రణయమూర్తిని నాహృదయపీఠాన ప్రతిష్టించానో లేదో నీకే తెలుస్తుంది. నీవునన్ను నిజంగా ప్రేమించావో లేదో! ఎన్నిసార్లు నీవు 'పవిత్రప్రేమ' యని యంగీకరించలేదు. ప్రణయమంటే క్షణికమైన యింద్రియోన్మాద మనుకున్నావా! బాహ్యసౌందర్యాన్ని జూచుటచే కలిగిన విషయమనుకున్నావా. ఏదీ యనుకోకపోతే నీవు నిర్వీర్యునిలాగ బానిసలాగ మౌనం వహించావేఁ! చూస్తూ-ఊరుకోడు భావ్యమని నీయంతరాత్మ అంగీకరిస్తూందా! నీవేచెప్పావు బాహ్యసౌందర్యాని దాటి అంతఃసౌందర్యాన్ని గుర్తించినపు డుత్పన్నమైన రసావిర్భావమే ప్రణయమని. సర్వం తెలిసికూడా యీమహత్తరమైన కార్యంలో నీవు అగ్బరుమాటల నాదల దాలుస్తున్నావా. నీవీవిధంగా అన్యాయంగా ప్రవర్తించినా రేపు ప్రపంచం చెప్పుకోదూ. మన ప్రణయాన్ని లోకం చెప్పకో నీచెప్పుగోక పోనీ నీకోసం నేనిట్లా పరితపిస్తూన్నదీ నాఅంతరాత్మకి తెలియదా. అల్లాకి తెలియదా. నీకోసం నేను సర్వస్వమూ వేయేల ప్రాణాలుకూడా అర్పిస్తా. ఆవిషయం నీకూ తెలుసు. నామెత్తని దేహ మెపుడైతే కొరడాదెబ్బల స్పర్శచే రక్తం స్రవించిందో!

నీవెన్ని వహ్లావీ పుష్పాలను దానిమ్మ మొగ్గలచేత కప్పుతేనేం. దానిమ్మ వృక్షాల్ని నీవెన్నిసార్లు ముద్దాడితేనేం. క్రియారూపకంగా,

నిశ్చలము, నిర్మలము, నిష్కళంకము మోక్షసామ్రాజ్యానికి సోపానము ప్రణయమా!

రక్తమయ సింహాసనమా!

సలీం నీకేదికావాలి. ఏది యపేక్షిస్తావ్.

ప్రణయప్రపంచంలో యొంపారుల బుజాలపై చేయివేసుకొని పక్షుల కిలకిలధ్వను లాలకిస్తూ ప్రణయగీతాలు హాయిగా పాడుకుంటూ స్వేచ్ఛగా సుఖంగా జీవించడానికి నీవంగీకరించవూ!

దేవాలయాల మసీదులుగ మార్చడం బలవంతాన హిందువుల్ని ఇస్లాంమతం కౌగలింపజేయడం రాజ్యాలు కొల్లగొట్టడం యుద్ధాలుచేయడం నిరపరాధుల్ని నిష్కారణంగా హింసించడం తాగుడు వేశ్యా లోలత్వం. అభిలషిస్తావా! సుఖం, శాంతి, ఆనందం తృప్తి ప్రణయమూ! దుఃఖం, ఆశ, విచారం, క్రోధం, పాపపంకిలము పాపభూయిష్టము సామ్రాజ్యసింహాసనమూ!!

స్వర్గమా! నరకమా!

సలీం నీవేది నిర్ణయించినా సరే! నేను దేనికీ నిన్ను ప్రోత్సహించను. నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమించాను. ఆ ప్రేమకోసమే నేనిపుడు జీవాలుత్యజిస్తున్నాను. ముందెన్నడో నీవు నన్ను చేపట్టుతా'వని బహిరంగంగా ప్రేమిస్తావని నేనీ కష్టాలు పడుతూ దుర్భర మరణాని కంగీకరించను. నీమీద నాకు రవ్వంతకూడా ఆగ్రహం లేదు. కాని నీజీవితమధ్యంలో అనర్కలీని విస్మరించకు. అదే నాతుదికోర్కె. అల్లా నిన్ను రక్షిస్తాడు. ఈఅభాగిని కింక సెలవు.

[అనార్కలీ యమునలో పడుతుంది. ఆకసం మేఘావృతమైపోయింది. ఆమె మరణించిందని మేఘకన్యలు కండ్లు తడిపెట్టినై. ఆమె నిర్మలప్రణయాన్ని చాటుతున్నై ప్రచండంగా ప్రజ్వలిస్తూన్న మెఱపులు. ఆమెనిశ్చలప్రేమను సూచిస్తున్నై మేఘాలు తమభయంకరమైన గర్జనల చేత. సౌదామినీదేవి మళ్ళీ మందహాస వీచికలతో పొడగట్టింది విశాలవిశ్వానికి అనర్కలీ మరణించ లేదన్నట్లుగా.]

—: అంకితం :—

—ప్రణయపూలకు—

మరువాడ నారాయణమూర్తి.

---

# వరూధిని ప్రవరులు.

(ప్రవేశం హిమాలయ పర్వతోపరిభాగమున ప్రవరుడు. ఎఱ్ఱగా, పొడుగ్గా, పలచగా, వుంటాడు. పల్లెటూరితరహా; ఛాందసం వోడుతూ వుంటుందతనిలో; నున్నటి పంపరపనసకాయ డిప్ప; దానిమీద చిన్నమోటిక. మొత్తంమీద ఆకాలపు కాంత కూంత సౌందర్యవంతుల్లో జమ. అతిథయస్తుడు. విచారిస్తూ వుంటాడు.)

ప్రవరుడు:—"అకలంకౌషధసత్వముం బలియ మాయాద్వారకా వంతికా, శికురుక్షేత్రప్రయాగములు నేసేవింపకుద్దండగం, దకవేదండవరాహవాహరిపుఖడ్గవ్యాఘ్రముమిమ్మంచు గోం, దకురాంజెల్లునె? బుద్ధిజాడ్య జనితోన్మాదుల్ గదా? శ్రోత్రియుల్." ఆహా! కృష్ణా! అపకోద్ధారకా! కనికరించవా! నేరక అనవ్యాసిగాడిచ్చిన గుళికనమ్మి దానిశక్తివల్ల యిక్కడికొచ్చి విచిత్రాలన్నీ చూచి తిరిగి పోదామంటే యెక్కడ పడిపోయిందో ఆవెధగుళిక! ఆకలి దహించుకుపోతోంది. దారీ తెన్నూ కనబడదు; ఇట్టి యీనిర్భకుని ప్రాణం పోతుందేమోనని భయమేనాలేదు. అబ్బే! వుంటే యిలాతిప్పుతావా? ఇంతకీ నీకయలేదేంచేస్తాం. ముసలితనం వచ్చి లేస్తే కూర్చోలేక కూర్చుంటే లేవలేక

220